మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పీయూ అభివృద్ధికి సహకరిస్తాం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 14 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిన్నారెడ్డి అన్నారు. పీయూ పరిధిలో ఉన్న వనపర్తి పీజీ సెంటర్‌కు బాలుర, బాలికల హాస్టల్ మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ లో ప్రజాభవన్ లో పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ చెన్నప్ప, డా.మధుసూదన్‌రెడ్డి తో కలిసి చిన్నారెడ్డిని కలిశారు. వనపర్తి పీజీ సెంటర్‌కు బాలుర, బాలికల హాస్టల్ ను మంజూరు చేయించాలని ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వనపర్తి పీజీ సెంటర్ కు హాస్టల్స్ మంజూరు చేయిస్తానని చిన్నారెడ్డి అన్నారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు.



జి. చిన్నారెడ్డిని కలిసిన పియు విసి, రిజిస్ట్రార్

### అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి

## పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేటటౌన్, నవంబరు 15 ప్రభాతవార్త:** నవంబర్ 17,18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో 4200మంది విద్యార్థులు గ్రూప్ 3పరీక్షలు సజావుగా రాసేందుకు 13పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈపరీక్షలలో 4ఫ్లయింగ్ స్క్వాడ్, 45మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 4 రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 15 మంది పిడబ్ల్యూడి క్యాండిడేట్స్ ఉంటారని తెలిపారు. ప్రజావాణి కలెక్టరేట్ హాల్ స్ట్రాంగ్ రూమ్ లోకేషన్ అని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గం.ల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గం.లకు ప్రారంభం కానుండగా 1:30లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గం.ల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.

### ఇథనాల్ బాధితులకు..

## ఎంపీ డీకే అరుణ భరోసా

**గద్వాల, నవంబరు 15 ప్రభాతవార్త :** ఇథనాల్ బాధితులకు అన్ని విధాల ఆదుకుంటామని ఎంపీ డీకే అరుణ రైతులకు భరోసా కల్పించారు. గద్వాలలోని ఆమె నివాసంలో ఎంపీ డీకె. అరుణను ఇథనాల్ భూబాధిత రైతులు శుక్రవారం కలిశారు. అబివృద్ధి పేరుతో తమ భూములు లాక్కోవాలని చూస్తున్నారని అరుమ్మకు వినతిపత్రం ఇచ్చారు. రాజోలి మండలం పెద్ద ధన్వాడ, మాన్దొడ్డి, చిన్న తాండ్రపాడు, వేణి సోంపురం, కేశవరం, తుమ్మిల్ల, పచర్ల, చిన్న ధన్వాడ, రాజోలి గ్రామల పరిసరాల్లో ఇథనాల్ పరిశ్రమ ఈ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్ సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో ఎంపీ డీకే అరుణ ఫోన్ లో మాట్లడి వివరాలు అడిగి తెలుకున్నారు. ఇథనాల్ పరిశ్రమకు కేంద్రమే అనుమతి ఇచ్చిందంటూ వస్తున్న అరోపణలపై ఎంపీ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెట్టకుండానే కేంద్ర అనుమతి ఇస్తదా? భూములలో పరిశ్రమలు పెట్టాలని ఎవరు అనుమతించారన్నారు. పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలెక్టర్ ను కోరారు. బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొదని డీకే అరుణ ఆదేశించారు.

### నవంబరు 18న బీసీ కమిషన్ చైర్మన్

## ఉమ్మడి జిల్లా కేంద్రంలో పర్యటన

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 15 ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల కులాల అభివృద్ధి, సామాజిక రాజకీయ, ఆర్థిక విశ్లేషణ చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి.నిరంజన్ గారి నేతృత్వంలో నవంబర్ 18న మహబూబ్‌నగర్ కలెక్టరేట్లు సమావేశం కానున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు బి.సి. కమీషన్ చైర్మన్ బి.నిరంజన్, బృందం సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు నవంబర్ 18న సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. బిసి కమిషన్ సభ్యులు జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాల వారు అనగా ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/ మైనారిటీ/ సంచార జాతుల వారి సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక విశ్లేషణపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులు, ఆసక్తి గలవారు తమ అభిప్రాయాలను వ్రాత పూర్వకముగా బీసీ కమీషన్ బృందం వారికి అందజేయవచ్చును. అభ్యర్థనతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన పార్మాట్‌ను పూరించి 6 సెట్లను మహబూబ్‌నగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్

### గ్రూప్3 పరీక్షకు సమయానికి

## పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి నవంబరు 15 ప్రభాతవార్త:** నవంబర్ 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8,312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.

# రేపు, ఎల్లుండి గ్రూప్ 3



- 17న రెండు సెషన్లు..18న ఒక సెషన్
- సెంటర్ల వద్ద 144సెక్షన్
- మహబూబ్‌నగర్ జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలు
- హాజరుకానున్న 19,465మంది అభ్యర్థులు
- పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, అబ్జర్వర్, చీఫ్ సూపరింటెండెంట్ లు, ఐడెంటికేషన్ అధికారులకు, జాయింట్ రూట్ ఆఫీసర్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీ, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పరీక్షకు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు మధ్యాహ్నం 2.30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్ లు మూసి వేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 18 న పేపర్ 3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం గేట్ లు ఉదయం 9.30 గంటలకు మూసి వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మహబూబ్ నగర్, దేవరకద్ర లో 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు 19,465 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వహణకు ఇద్దరు రీజియనల్ కో ఆర్డినేటర్ లను నియమించినట్లు, రీజియనల్ కో ఆర్డినేటర్ 1 ఐదు రూట్ లు, 25 సెంటర్ లు, రీజియనల్ కో ఆర్డినేటర్ 2 ఐదు రూట్ లు 27 సెంటర్ లు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. 52 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 10 మంది జాయింట్ రూట్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 224 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులు ఇద్దరిని నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలు గా గుర్తించిన విద్యా సంస్థలకు ప్రభుత్వం ఈ నెల 17,18 తేదీల్లో సెలవులు ప్రకటించినట్లు తెలిపారు.

### అభ్యర్థులకు సూచనలు..

- అభ్యర్థులు తప్పనిసరిగా మొదటి పేపర్ పరీక్షా సెషన్ కోసం డౌన్‌లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్‌లకు ఉపయోగించాలి.
- అభ్యర్థులు తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు తప్పనిసరిగా హాల్ టిక్కెట్‌ను భద్రపరచాలి
- అవసరమైనప్పుడు హాల్ టికెట్ ను సమర్పించాలి
- అభ్యర్థులు బ్లాక్/బ్లూ బాల్ పాయింట్ పెన్నులు ఫొటో అతికించిన హాల్ టికెట్ ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫొటో కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకురావాలి.
- అభ్యర్థి పరీక్షకు కనీసం ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పీక్ అవర్స్‌లో పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి పట్టే సమయాన్ని అంచనా వేయాలని, పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవడానికి పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన లోకేషన్‌ను కూడా తెలుసుకోవాలని సూచించారు.
- పరీక్షా కేంద్రం మార్పు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడదు.
- అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమెటికల్ టేబుల్‌లు, లాగ్ బుక్‌లు, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, జోలాస్, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్స్, చార్ట్‌లు, లూజ్ షీట్‌లను తీసుకువెళ్ళడానికి అనుమతి లేదు.
- ఆభరణాలు (మంగళసూత్రాలు, బ్యాంగిల్స్ మరియు సంబంధిత వస్తువులు మినహా) ఏదైనా ఇతర గాడ్జెట్‌లు/ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ పరికరాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై కలిగి ఉండటం వలన పరీక్ష/పరీక్షలకు వారి అభ్యర్థిత్వం చెల్లుబాటు కాకుండా పోతుందని తెలిపారు.
- అభ్యర్థి పాద రక్షలు(చెప్పులు) మాత్రమే ధరించాలని, షూలు ధరించకూడదు అభ్యర్థుల విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి గది/నిల్వ సౌకర్యం కల్పించడం జరుగదు.
- మోడల్ సమాధాన పత్రాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.
- అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకుని బబ్లింగ్ కరెక్ట్ గా చేయడం అభ్యాసం చేయాలి వీలీళి జవాబు పత్రం / ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌లో ఏదైనా వివరాలను పూరించే ముందు అభ్యర్థి వాటిపై ముద్రించిన సూచనలు నిశితంగా చదివి పాటించాలి.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

### ఘనంగా బిర్సా ముండా

# జయంత్యుత్సవాలు



- నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్ కలెక్టరేట్లో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు..
- పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 15 ప్రభాత వార్త:** శుక్రవారం ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన ఆదివాసి నాయకులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొమురం భీమ్, బిర్సా ముండా, రాంజీ గోండుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ 6900 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని, గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించిందని, దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. యువరాజును రాముడిని చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం అని చెప్పారు. భారతదేశ సంస్కృతి, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. అంతకుముందు నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొమురం భీమ్, బిర్సా ముండా, రాంజీ గోండుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఆదివాసీల అభివృద్ధికి అనేక సంక్షేమ -మిగతా4లో..



గమ్యం చేరకముందే మొరాయించిన గద్వాల ఆర్టీసీ బస్సు

# ఫిట్‌లెస్..

- గద్వాల డిపోలో ఫిట్‌నెస్ లేని బస్సులు
- మార్గ మధ్యంలోనే మొరాయిస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**గద్వాల, నవంబరు 15 ప్రభాతవార్త :** గద్వాల ఆర్ టి సి డిపోలో బస్సులకు సరైన ఫిట్నెస్ లేక పోవడంతో బస్సులు ఎక్కడ పడితే అక్కడ నిలిచి పోతున్నాయని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. డిపోలో కొత్త బస్సులు తక్కువ ఉన్నాయని పాత ఎక్కువగా ఉన్నాయని, గద్వాల తాలూకాలో అనేక గ్రామాలకు ఎర్ర బస్సులు తిరుగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం గద్వాల బస్టాండ్ నుండి అయిజకు బయలుదేరిన బస్సు మేలచెరువు స్టేజి వద్దకు చేరుకోగానే -మిగతా4లో..



దెబ్బలు తగిలిన వారిని అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

### దైవదర్శనానికి వెళ్తూ..

## అదుపుతప్పిన టూరిస్ట్ బస్సు

- పెబ్బేరు మండల పరిధిలో ఘటన
- తప్పిన పెనుప్రమాదం

**పెబ్బేరు, నవంబరు 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని నేషనల్ హైవే 44 పై చాపల బాల్ రెడ్డి వెంచర్ దగ్గర శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో టూరిస్ట్ బస్సు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108 సహాయంతో పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా కరీం నగర్ జిల్లా దుర్సెడూ గ్రామం నుండి జోగులాంబ గద్వాల జిల్లా పుణ్యక్షేత్రమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించు కోవడానికి బస్సు నెంబర్ ఏపీ 26 టిడి 5933 బస్సులో 58 మంది ప్రయాణిస్తున్నారు. 30మంది గాయాలయ్యాయి. నేరెల్లి అంజయ్య, ఎల్లస్వామి, అంజలి, తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పెబ్బేరు ఎస్ఐ సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి క్షతగాత్రులను గవర్నమెంట్ దవాఖానకు తరలించారు. జోగుళాంబ అమ్మవారి అనుగ్రహంతో పెద్ద ముప్పు తప్పిందని అమ్మవారిని వేడుకున్నారు.



### పోటెత్తిన

## భక్తజనం

**కురుమూర్తి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.**

## సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సోదరులు

**జడ్చర్ల, నవంబరు 15 ప్రభాతవార్త:** ఈ నెల 17న రాత్రి 7 గంటలకు నిర్వహించే సదరు ఉత్సవాలను విజయవంతం చేయాలని యాదవ సోదరులు లడ్డుయాదవ్, హరిబాబుయాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌక్‌లో నిర్వహించిన సమావేశంలో యాదవ సోదరులు మాట్లాడుతూ ఈనెల 17న జడ్చర్లలో నిర్వహించే సదర్ ఉత్సవాలకు కురమ మరియు యాదవ, హిందు బంధువులందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.సదరు ఉత్సవాలకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఎంపీలు డీకే.అరుణ, మల్లురవి, మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఎర్ర శేఖర్, అంజయ్య యాదవ్, జైపాల్‌యాదవ్, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. సదరు ఉత్సవాలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గుర్తింపు ఇవ్వడం ఎంతో హర్షించదగిన విషయమని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లోనూ రాణించాలి

### మక్తల్ ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై

**మక్తల్, నవంబరు 15 ప్రభాతవార్త:** త్వరలో ఉత్తరప్రదేశ్ లోని మీరట్ పట్టణంలో జరిగే జాతీయ స్థాయి ఖో ఖో క్రీడల్లోనూ తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు విశేషంగా రాణించి, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఖో ఖో బాలబాలికల జట్ల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఖో ఖో జట్టుకు శిక్షణ శిబిరాన్ని మారుమూల ప్రాంతమైన కర్నిలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు ఏమాత్రం తప్పొప్పులకు తావివ్వకుండా క్రీడా స్ఫూర్తితో జాతీయ క్రీడల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.గోపాలం, ఖో ఖో అకాడమీ కోచ్ రంజిత్ కుమార్, సతీష్, శిక్షణ శిబిరం ఇంచార్జ్ బి.రూప తదితరులు పాల్గొన్నారు.

## డిప్లమా కోర్సుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త :** నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండు సంవత్సరాల పారామెడికల్ డిప్లమా కోర్సు కోసం 2024 25 సంవత్సరానికి ఇంటర్ అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి రామ్ కిషన్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కలెక్టర్ చిత్తా పట్నాయక్ గారి ఆధ్వర్యంలో ఈ అడ్మిషన్ ల కోసం విద్యార్థులు నేరుగా తమ దరఖాస్తులను తేదీ 15.11. 2024 వరకు ఉదయం 10 గం.ల నుండి మూడు గంటల వరకు దరఖాస్తు నమూనా వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకొని పూర్తిచేసిన దరఖాస్తు లు మరియు జిరాక్స్ సర్టిఫికెట్లతో అప్పక్ పల్లి లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండు సంవత్సరాల పారామెడికల్ డిప్లమా కోర్సు కోసం దయాలసిస్ 30, ఈసీజీ 30 సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

## బ్రహ్మంగారి గుడి వద్ద అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఉప్పునుంతల, నవంబరు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ముందు మండపం నిర్మాణానికి శుక్రవారం విశ్వబ్రాహ్మణ సోదరులు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. విశ్వబ్రాహ్మణ సోదరులు గతంలో అందరి సహకారంతో ఆలయ గర్భ గుడి నిర్మాణం చేపట్టారు. ఆలయం ముందు మండపం నిర్మాణానికి అందరి సహకారం తీసుకొని పనులు చేపడుతున్నారు. నిర్మాణ పనులకు దాతలు ముందుకువచ్చి సహకరించాలని వారు కోరారు.పనులు శ్రీకారం చేపట్టిన వారిలో విశ్వబ్రాహ్మణ సోదరులు ఉప్పునుంతల కృష్ణమాచారి, ఉప్పునుంతల వెంకటయ్య చారి, కపిలవాయి లక్ష్మీపతి, ఉప్పునుంతల రమేష్, కట్ట మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



మండపం నిర్మాణానికి శంకుస్థాపన

## అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

### చంద్రశేఖర్ నాయక్ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు



**వనపర్తి నవంబరు 15 ప్రభాతవార్త :** లగరచర్ల గ్రామములో గిరిజనులు వారి భూములు కాపాడు కోవటానికి నిరసన చేస్తే వారిని ఉగ్రవాదుల్లాగా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని చంద్రశేఖర్ నాయక్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు పెట్టిన భిక్ష సి.ఎం పదవి అని అది మరచి వారిపై దాడి చేయడం హేయ మైన చర్య అని అన్నారు. గత ప్రభు త్వం రిజర్వాయర్ కోసం భూ సేకరణ చేస్తే గ్రామాలకు వచ్చిన అధికారులను తరిమి కొట్టండి అని అన్నది నీవు కాదా అని ప్రశ్నించారు. ఫార్మసీ కంపెనీ వల్ల గిరిజన జీవనాధారం పోయి విష వాతావరణం వచ్చి గిరిజనుల బ్రతుకు ఛిద్రమవుతుందని ఆ ప్రతిపాదన విరమించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గిరిజనులను కాపాడు కోవడం బి.ఆర్.ఎస్ బాధ్యత అని అందు కోసం మానవహక్కుల కమిషన్,హైకోర్టు,ఎస్.సి,ఎస్.టి కమిషన్ వారు సుమోటగా కేసు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని చంద్రశేఖర్ నాయక్ కోరారు.

## సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**వనపర్తి ప్రతినిధి నవంబరు 15 ప్రభాతవార్త:** నవంబర్ 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8,312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.

## ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు



**వనపర్తి ప్రతినిధి నవంబరు 15 ప్రభాతవార్త :** భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జార్ఖండ్‌లోని హజారీబాగ్ నుండి ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ను ప్రారంభించారు. శుక్రవారం ఈ పథకం ప్రారంభం సందర్భంగా వనపర్తి ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కు గిరిజన వసతి గృహాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఈ పథకం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రూ.79,156 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రధాని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి , గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా, గిరిజనుల అభివృద్ధి కోసం ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ప్రారంభించినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రత్యేక అధికారి డిఈఈ సత్యానందం, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో డాక్టర్ బాలకిష్టయ్య చిరస్థాయిగా నిలిచారు

- తన వైద్యవృత్తితో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడిన ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య
- డాక్టర్ బాలకిష్టయ్య వైద్య సేవలు స్ఫూర్తి కలిగించే విధంగా కాంస్య విగ్రహం ఏర్పాటు



డాక్టర్ బాల కిష్టయ్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి నవంబరు 15 ప్రభాతవార్త :** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ బాలకృష్ణ సేవలు ప్రజలు మరువలేరని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు డాక్టర్ బాలకిష్టయ్య వైద్య సేవలు స్ఫూర్తి కలిగించే విధంగా కాంస్య విగ్రహం ఏర్పాటుచేశామని మాజీ మంత్రి అన్నారు డాక్టర్ బాలకిష్టయ్య శతజయంతి పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని డాక్టర్ బాల కిష్టయ్య విగ్రహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకిష్టయ్య తన వైద్యవృత్తితో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడి ప్రజా డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన 25ఏండ్లు సర్పంచ్,ఛైర్మెన్‌గా పదవులు నిర్వహించి ముందు చూపుతో ఆనాడే వనపర్తికి శాశ్వత మంచినీటి పథకం ఏర్పాటు చేశారని రెండు సార్లు ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించారని అందులో మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,హైస్కూల్ తో పాటు జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసి విద్యా వైద్యం అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా మహిళా జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశారు అని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో డాక్టర్ బాలకిష్టయ్య కృషి మరువలేనిది అని అన్నారు. బాలకిష్టయ్య ప్రధాన అనుచరులు బలరామ్ అనాడే ప్రజల మనిషి పేరుతో వారి జీవిత విశేషాలతో పుస్తకం ఆవిష్కరణ చేశారని మరోసారి రెండవ సంకలనం వచ్చే విధంగా కృషి చేయాలని అందుకు నా సహకారం ఉంటుందని అన్నారు.

అనంతరం డాక్టర్ బాలకిష్టయ్య కుమారుడు డాక్టర్ బుపేశ్ మాట్లాడుతూ బాలకిష్టయ్య వ్యక్తి కాదని ఒక శక్తి,ఒక వ్యవస్థ అని మాతో పాటు ఎందరికో వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. వారి పేరిట ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న గౌరవ నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మయ్య,గట్టు యాదవ్,పి.రమేష్ గౌడ్,వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,గంధం బాలపీరు,గంధం పరంజ్యోతి కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,కంచే రవి,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్,మతీన్, జోహేబ్ హుస్సేన్,సూర్యవంశపు గిరి,మాణిక్యం,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల రాము, నందిమల్ల రమేష్, ఆరీఫ్,తి.రీ.పాషా,ముదుసార్, ఎన్ సుబ్బు,ఎన్.రవి,ఖాదర్,శిరిగిరి మన్నెం,ఖాధర్షా,వజ్రాల రమేష్, డాక్టర్ బాలకిష్టయ్య అభిమానులు బలరాం సార్,స్వరాజ్యం సార్, పలుస శంకర్ గౌడ్,గంధం నాగరాజు మల్యాల బాలస్వామి,అమర్నాథ్, నందిమల్ల అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ పాల్గొన్నారు.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ట్రాఫిక్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ బాల్‌రాజ్



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీస్ బాల్ రాజ్ అన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని , సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఎక్కువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను అన్నారు. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు, రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఆంజనేయులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేటలో స్టెనో/ టైపిస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో /టైపిస్ట్ 1 (జనరల్), రికార్డ్ అసిస్టెంట్ 1 పోస్ట్ (జనరల్), డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా భర్తీకి అభ్యర్థులు రిజిస్టర్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా ఈ నెల 30 సాయంత్రం 5 గం॥ లోగా చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం నారాయణపేట కార్యాలయంకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. స్టెనో/టైపిస్ట్ పోస్టుకు యుజిసి గుర్తింపు పొందిన ఏదేని డిగ్రీ, 120 డబ్ల్యూ.పి.ఎం వేగంతో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్ హయ్యర్ గ్రేడ్ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీష్ షార్ట్‌హ్యాండ్ హయ్యర్ గ్రేడ్‌లో అందుబాటులో లేకుంటే,ఇంగ్లీషులో షార్ట్‌హ్యాండ్ లోయర్ గ్రేడ్ పరిగణించబడుతుంది.ఆంగ్లంలో హయ్యర్ గ్రేడ్‌లో టైప్‌రైటింగ్‌లో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి(45 డబ్ల్యూ.పి.ఎం. వేగంతో), అందుబాటులో లేకుంటే ఆంగ్లంలో టైప్‌రైటింగ్ హైయర్ గ్రేడ్ ఆంగ్లంలో టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరిగణించబడుతుంది. కంప్యూటర్ ఆపరేటర్ లో పరిజ్ఞానం లేదా అర్హత కలిగి ఉండాలి. రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు స్టేట్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించే ఎస్.ఎస్.సి పాస్ అయి ఉండాలని లేదా ఉన్నత విద్య, టెక్నికల్ అర్హతలు ఉంటే ఒరిజినల్ సర్టిఫికెట్ దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థులు 18 సంవత్సరంలు పూర్తి అయి సెప్టెంబర్ ఒకటి 2024 నాటికి 34 సంవత్సరాలలోపు ఉండాలని తెలిపారు. ఎస్సి,ఎస్టి, బిసి, ఈ డబ్ల్యూ ఎస్‌లకు 5సంవత్సరాల సడలింపు,వికలాంగులకు 10 సంవత్సరాలు,ఎక్స్ సర్వీస్ మెను తెలంగాణ స్టేట్ అండ్ సబర్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో ఓ.సి, బి.సి.అభ్యర్థులు 800 రూపాయలు డిడి, ఎస్సి, ఎస్‌టి అభ్యర్థులు 400రూపాయలు డి.డి రూపంలో "ది సెక్రటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నారాయణ పేట పేరున చెల్లించాలన్నారు. అభ్యర్థులకు రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ టైపిస్ట్ /స్టెనో గ్రాఫర్ పోస్ట్‌కు నిర్వహించి ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు,రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్‌కు రాత పరీక్ష, ఓరల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పూర్తి వివరాలకు జిల్లా కోర్టు వెబ్‌సైట్ ద్వారా తెలియజేయబడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు.

## కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



టిడిపి సభ్యత్వం చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం కందేన్ పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు హడ్ హక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పై ప్రజల్లో ఆదరణ తగ్గలేదన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ పై అభిమానం ఉన్న నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వము తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. యావత్ తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తెలంగాణ గడ్డపై పుట్టిన తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీని తెలంగాణలో పూర్వ వైభవం తీసుకురావడానికి తెలుగుదేశం పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది సభ్యత్వం రుసుము రెండు సంవత్సరాలకు 100 రూపాయలు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా కార్యకర్త చనిపోతే అంత్యక్రియల కోసం పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలియజేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారము కావాలన్నా తెలుగుదేశం పార్టీ నుండి సాధ్యపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అశప్ప, అంజిలప్ప, శివకుమార్, అంజప్ప,గంగమ్మ,అంజి చిన్నయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

### అన్నా చెల్లెలు ఇద్దరికీ

## గ్రూప్4లో ఉద్యోగాలు





**వెల్దండ, నవంబరు 15 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధి లోని రాచూరు గ్రామానికి చెందిన గంగదారి వెంకటేష్, స్వరూప దంపతుల కుమారుడు కుమార్తె టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-4 ఫలితాల్లో ఇద్దరు అన్నాచెల్లెలు గంగదారి శ్రీకాంత్, గంగదారి లలితలు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గంగదారి శ్రీకాంత్ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భూ పరిపాలన విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా, గంగదారి లలిత ఉస్మానియ యూనివర్శిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగాలు సాధించారు. కుమారుడు, కూతురు ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఘనంగా

## భగవాన్ బిర్సా ముండా జయంతి




ఏకలవ్య పాఠశాలలో బిర్స ముండా జయంతి వేడుకలు

**వెల్దండ, నవంబరు15 ప్రభాతవార్త:** మండలంలోని గుండాలలోని ఏకల వ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్స ముండా జయంతివేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో గుండాల గ్రామంలో ప్రభాత భేరి నిర్వహించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలతో కలిసి సైనిక విప్లవం సృష్టించిన గొప్ప వీరుడు,స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా అని కొనియాడారు.అలాగే ఆయన జన్మదినం నవంబర్ 15న దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ దివాస్‌గా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పర్వతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుమన్,భాస్కర్, రీనాతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**ఉప్పునుంతల,నవంబర్15 ప్రభాతవార్త:** నేడు శనివారం మండలంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ క్షేత్రం మీదుగా వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి తెలిపారు. నేడు శనివారం మధ్యాహ్నం మామిళ్ళపల్లిలో 2.30 గం.లకు, మొల్గరలో 3.00గం.లకు, కంసానిపల్లిలో 3.30 గం.లకు,తాడురులో 4.15 గం.లకు, పెనిమిళ్ళ లో 5.30 గం.లకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఉప్పునుంతలలో పశుగణన



ఉప్పునుంతలలో పశుగణన నిర్వహిస్తున్న పశు వైద్యాధికారులు

**ఉప్పునుంతల,నవంబర్15 ప్రభాతవార్త:** స్థానిక పశు వైద్యశాల వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పునుంతలలో అఖిల భారత పశుగణన కార్యక్రమం నిర్వహించారు.ప్రతిఇంటిలో ఉన్న ఆవులు,గేదెలు,మేకలు,గొర్రెలు,కుక్కలు,కోళ్లసంఖ్యను పరిగణ నలోకి తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని పశువు వైద్యాధికారిణి డాక్టర్ దీప్తి తెలిపారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్‌గా డాక్టర్ దీప్తి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్యూమరేటర్లు కమల,హబీబ్, తిరుపతయ్య, శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

## భవానీ మందిర్‌లో కార్తీక పౌర్ణమి పూజలు

**నారాయణపేట టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబాభవాని ఆలయంలో శుక్రవారం ఎస్ ఎస్ కే.సమాజ్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు,భక్తులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు.అంతకు ముందు అమ్మవారికి అభిషేకం, అర్చన ,ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ పెద్దలు మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## మేఘన్నా అభయహస్తం..



బాధితులకు నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు నవంబరు 15 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో చెలిమిళ్ళ కిష్టారెడ్డిపేట కు చెందిన బుడగ జంగాల కాలనీ ధూపం పెద్దయ్య మృతి చెందడం జరిగింది. విషయాన్ని 6వ వార్డ్ ఇంచార్జ్ ధూపం సర్వేష్ వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ధూపం పెద్దయ్య దినకర్మ ఖర్చుల కొరకు 5000/రూపాయల ఆర్థిక సహాయం పంపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు ఇంచార్జ్ ధూపం సర్వేశ్,రాజా గౌడ్, బోయ శివ,అంజి,పుల్లయ్య, రంగస్వామి,కృష్ణయ్య గౌడ్ ,వెంకటేశు,కే కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపిక







**మక్తల్,నవంబర్ 15 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని కర్ని గ్రామానికి చెందిన ముగ్గురు ఇటీవల విడుదలైన గ్రూప్4 ఫలితాల్లో ప్రతిభను కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన బి.నందిని, బి.కళ్యాణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్ లుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. బి.నందిని ఇటీవల గ్రూప్ 2 లో స్వల్ప తేడాతో ఉద్యోగాన్ని సాధించలేకపోయారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా భర్త రాజీవ్ రెడ్డి ప్రోత్సాహంతో గ్రూప్ 4 లో ప్రతిభను కనబరిచి మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని సాధించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన హోంగార్డు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు బి. కళ్యాణ్‌రెడ్డి బీటెక్ వరకు చదివారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో గ్రూప్ 4 పరీక్షలు రాసి ఎడ్యుకేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించారు. అలాగే గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి గత ఏడాది పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికై ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్నాడు. గతంలో రెండు మార్కుల తేడాతో ఎస్సై ఉద్యోగాన్ని కోల్పోయిన భాస్కర్ రెడ్డి అదే పట్టుదలతో శ్రమించి ఇప్పుడు గ్రూప్4 లో రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. ఒకే గ్రామం నుంచి ముగ్గురు గ్రూప్ 4లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో గ్రామస్తులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు





**ఉప్పునుంతల, నవంబరు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు ఆలయ ప్రాంగణంలో వెలిగించారు. అనంతరం సామూహిక కేదారేశ్వర వ్రతాలను నిర్వహించారు. శుక్రవారం వేకువజామునే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

**పెబ్బేర్ నవంబరు 15 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో తొగుటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపాలు, అమ్మవారి కి బోనం అలంకరణ,పల్లకి సేవ, భజన చేసుకుంటూ కార్యక్రమంతో విజయ వంతంగా పూజలు చేశారు.అమ్మవారికి భక్తులు భజన బృందం భజన చేశారు.అనంతరం పెద్ది కోట్ల రాముడు వారి కుటుంబ సభ్యులు అల్పాహారం చేపించారు. చౌడేశ్వరాలయానికి కొత్తగా పల్లకి సంఘ ప్రసాద్ అందజేశారు,వారికి తొగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు వారిని శాలువా కప్పి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట వీర క్షత్రియ మహిళలు యువకులు పాల్గొని కోలాటం, భజన చేసుకుంటూ ఘనంగా పూజలు చేశారు.

## ఫిట్‌లెస్..

(మొదటి పేజీ తరువాయి)

ఆగిపోయింది. ఫిట్నెస్ లేని బస్సులతో గద్వాల జిల్లా ప్రయాణికులు పరేషాన్ అవుతున్నారు. కాలం చెల్లిన బస్సులను ఆర్టీసీ అధికారులు లాభాల కోసం రోడ్లపైకి తీసుకొస్తున్నారు. బస్సులు ఊరు దాటకముందే ఆగిపోతుండడంతో ప్రయాణికులు పరేషాన్ లో పడుతున్నారు. శుక్రవారం గద్వాల ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆయిజకు బయలుదేరిన బస్సు మేళ్లచెరువు చౌరస్తా దాట గానే ఆగిపోయింది. అందులో దాదాపు 60 నుంచి 70 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు అకస్మాత్తుగా ఆగిపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసీ డిఎం, సీఐలకు ఫోన్ చేసి ప్రయాణికులు తమ గోడును వెల్లబోసుకున్నారు. అయినా ప్రయాణికులను పట్టించుకున్న పాపాన పోలేదు. బస్సు ఆగిన తర్వాత గద్వాల బస్టాండ్ నుండి అయిజ కు వెళ్లే బస్సులు కూడా కెపాసిటీకి మించి రావడంతో ప్రయాణికులను చూసి వచ్చిన బస్సులు ఆగకుండా వెళ్ళిపోయాయి.దీంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. ఆర్టీసీ అధికారులకు లాభార్జన మీద ఉన్న దృష్టి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలనే దృష్టి లేకపోవడం దురదృష్టకరమని ప్రయాణికులు వాపోయారు.ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా ఫిట్నెస్ కలిగిన బస్సులను నడపాలని ప్రయాణికులు కోరారు.

## ఘనంగా బిర్సా ముండా జయంత్యుత్సవాలు



బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

పథకాలు నిర్వహించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా, విద్యా పరంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సారథి సంస్కృతిక శాఖ కళాకారులు గిరిజన నాయకుల త్యాగాలపై పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు ఆయా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధికి కృషి

- పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ మోహన్ రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 15 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలు గిరిజనుల అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నాయని, పథకాలను సద్వినియోగం చేసి అభివృద్ధి చెందాలని మహబూబ్నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఆదివాసీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు నిర్వహించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా, విద్యా పరంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సూచించారు. వివిధ గిరిజన పాఠశాలలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలను ఉట్టిపడేలా నిర్వహించిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, గిరిజనులు ఆయా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకముందు ఘనంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ కార్యాలయం లో ధర్తీ ఆబాభగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలు,గిరిజన గౌరవ దినోత్సవ సమారోహ నిర్వహించారు. బీహార్ రాష్ట్రం జముయి నుంచి రూ.6600 కోట్ల పథకాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభోత్సవం, పునాది ప్రజలకు అంకిత కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.



గిరిజనులతో కలెక్టర్ బదావత్ సంతోష్



నృత్యాలు చేస్తున్న గిరిజన విద్యార్థులు

# శ్రీకురుమతి కొండకు పోటెత్తిన భక్తజనం

- భక్తితో పరవశించి..కార్తీక దీపాలు వెలిగించి.. పరవశించిన భక్తజనం
- జాతర రహదారులు యాత్రికులతో కిటకిట

**చిన్నచింతకుంట, నవంబరు 15 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు.శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుంచే కాకుండా పట్టణ, పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలలో శ్రీకురుమతి కొండకు ఉదయాన్నే చేరుకున్నారు. కొండ దిగువన ప్రధాన మెట్లపై కార్తీక దీపాలను వెలిగించి భక్తులు పరవశించిపోయారు.శ్రీకురుమతి వాసా..గోవిందా నామస్మరణతో కాంచన గుహ పులకరించింది. కొండ దిగువ నుంచి ప్రధాన మెట్లపై క్యూలైన్ల లో బారులు తీరి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు



కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు




కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పరమాన్నంతో దాసంగాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.జాతరలో భక్తుల రద్దీ ప్రాంతంలో భక్తుల సెల్ ఫోన్లు పోవడంతో భక్తులు పోలీసులను ఆశ్రయించారు. తమ విలువైన వస్తువులను భక్తులు భద్రంగా ఉంచుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. జాతర రహదారులు యాత్రికులతో శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం జాతర మైదానంలోని వివిధ దుకాణాలలో యాత్రికుల కొనుగోళ్లతో రద్దీగా మారాయి. మిఠాయి దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాల వద్ద మహిళా యాత్రికుల కొనుగోళ్లతో కిటకిటలాడాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తమ ఆడపడుచులకు మట్టిగాజులు వేయించడం ఆనవాయితీ దీంతో మట్టి గాజుల దుకాణాలు మహిళ యాత్రికులతో సందడిగా మారాయి.



స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు







కొండ దిగువన భక్తులతో కిక్కిరిసిన జాతర మైదానం

# మహనీయుల ఆశయాలను సాధించుకుందాం!

### షాబాద్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ప్రొఫెసర్ కాసిం

**ఇటిక్యాల నవంబరు 15 ప్రభాతవార్త:** భారతదేశ ఆధునిక రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో పోరాడి హక్కులు సాధించుకోవాలని యువత మహనీయుల ఆశలను ముందుకు తీసుకెళ్ళేందుకు ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలని షాబాద్ గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకొని గొప్ప పండుగ జరుపుకోవడం సంతోషకరమని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని షాబాద్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. గ్రామ పెద్దలు. ఉద్యోగులు. ఐక్యమత్యంగా గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం. హైకోర్టు న్యాయవాది డాక్టర్ కదిరే కృష్ణ హాజరయ్యారు. మహనీయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాలను గ్రామస్తులతో కలిసి ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ కాసిం. హైకోర్టు న్యాయవాది కదిరే కృష్ణ ఆవిష్కరించారు. అలాగే పక్కనే ఉన్న మహాత్మా గాంధీ. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉస్మానియాని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాసిం మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెరువులోని నీటి కోసం పోరాడి హక్కులు సాధించుకున్నారని గుర్తు చేశారు. మహనీయుడు అంబేద్కర్ ఎన్నో అవమానాలకు గురయ్యారని ఆ కాలంలోనే అంబేద్కర్ గొప్ప చదువులు విదేశాలలో చదువు కున్నారని తిరిగి భారతదేశానికి వచ్చి అందరికీ సమాన హక్కులు ఉండాలని భారత రాజ్యాంగం నిర్మాణంలో ఎంతో మేధావి శక్తితో రాజ్యాంగం రచించారని ఇందులో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర కూడా ఎంతో వెలకట్టలేనిది అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం దేశంలోని పాలకులు సమానమైన హక్కులు కల్పించడం లేదని అంబేద్కర్ రాజ్యాంగం అందరి కోసం రాస్తే అది కొందరికి మాత్రమే ఉందన్నారు. అంటరాని వారి కోసం మహిళల కోసం పేదవారి కోసం భారత రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ కృషి ఎంతో ఉందన్నారు. మనకు కావలసిన హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని యువతకు గుర్తు చేశారు. దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని గుర్తు





సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కాసిం, హైకోర్టు న్యాయవాది కదిరే కృష్ణ



షాబాద్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని చదువుకున్న యువత సమాజం కోసం ఆలోచించేలా ఉండాలని మద్యానికి మత్తుకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదువుకొని మహనీయుల ఆశాలను ముందుకు తీసుకు వెళ్లేలా ఉంటామని ప్రతిజ్ఞ చేసుకోవాలన్నారు. హైకోర్టు న్యాయవాది కదిరే కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాన హక్కుల కోసం రాశారని అయినా ఇంకా గ్రామాలలో సమానత్వం రాలేదన్నారు. ఇదే గ్రామంలో 30 ఏళ్ల క్రితం అంటరానితనం ఉండేదని గుర్తు చేశారు.75 వేల స్వాతంత్రం వచ్చిన దేశంలో ఇంకా పేద వర్గాల స్థితిగతులు మారలేదని అంబేద్కర్ చిన్ననాటి నుండి నీళ్ల కోసం పోరాడి హక్కులు సాధించారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఉద్యోగాలలో రాజకీయ పదవులలో ఉంటున్నామని అంతేకాక ఢిల్లీ కోటమన సింహాసనం మీద అడుగు పెట్టేందుకు మనం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని బహుజనులు రాజ్యాంగం హక్కులు రాజకీయాల్లో రాణించేందుకు క్రమశిక్షణ ఆలోచన పట్టుదల ఉండాలని ఎన్నికల్లో కూడా మనం బాగా ఆలోచించుకొని ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాల న్నారు. మహనీయుల త్యాగాలపై కళాకారులు గోపాల్ ఆధ్వర్యంలో ఆటపాటల ద్వారా కళాకారులు ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారిని ఘనంగా సన్మానించారు. గ్రామంలో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు అంబేద్కర్ యువజనసంఘ సభ్యులు గ్రామపెద్దలు గ్రామ నాయకులు యువత అందరూసహాయ సహకారాలతో విగ్రహాలఏర్పాటుకు కృషి చేశారు.ఈ కార్యక్రమం లో రామ్మోహన్. ఆర్ మోహన్, మధుసూదన్ బాబు, పీసీసీ మెంబర్ రేపల్లె కృష్ణ, గ్రామానికి చెందిన ఉద్యోగులు ప్రభాకర్‌శాస్త్రి, ప్రభుదాసు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, జోగులాంబ ఆలయ చైర్మన్ బాలకృష్ణారెడ్డి,యువనాయకుడు కిషోర్, మాజీ ఎంపిటిసి తిరుపతిరెడ్డి, న్యాయవాది తిమ్మారెడ్డి, డీలర్ గజేంద్ర రెడ్డి, కృష్ణారెడ్డి, పోతురాజు సోమనాద్రి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేలు, హనుమంతు, చిన్నయ్య, రాముడు, ఉదయ్ కిరణ్, శనగపల్లి మాజీ సర్పంచ్ పావని వెంకటేష్ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామ మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణంలో రైతుల త్యాగాలు మరువలేనివి

- గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మెహన్‌రెడ్డి
- భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించిన ఎమ్మెల్యే

**గద్వాల, నవంబరు 15 ప్రభాతవార్త:** ప్రాజెక్ట్ ల నిర్మాణంలో రైతుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే కృష్ణ మెహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం తరఫున నష్టపరిహారంగా ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అందించారు. 90 మంది రైతులు భూములు కోల్పోతే మొదటి విడతగా 46 మంది రైతులకు ఐదు కోట్ల 40లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం తరఫున లబ్ధిదారులకు చెక్కులనుఎమ్మెల్యే అందించినారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం కృష్ణమ్మ వరదలతో రేకుల పల్లి గ్రామంలో సమీపంలోని జెన్కో దగ్గర 67 ఎకరాల వరకు రైతులు తమ భూములను కోల్పోవడం జరిగిందన్నారు. దాదాపుగా 90 మంది రైతులు తమ భూములను త్యాగం చేసి జెన్కో లో విద్యుత్ ఉత్పత్తికి సహకరించినందుకే నేడు ప్రజలకు నాణ్యత మైన కరెంటు సరఫరా కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమిని ఎంతో పెద్ద మనసుతో ఆనాడు భూమిని ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందన్నారు.కావున జెన్కోఅధికారులతో పలుమార్లు కలిసి మాటాడి భూమిని కోల్పోయిన రైతులను ఆదుకోవాలని వారికి ఏదో రూపంలో ప్రభుత్వం వారికి నష్టపరిహారం అందించాలని కోరడం జరిగిందన్నారు.ఈ మేరకు ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతుకు ప్రతి ఎకరానికి ఏడు లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఏడు లక్షల రూపాయలు కూడా తక్కువని ప్రస్తుత భూమి విలువ ధర30,40 లక్షల రూపాయలు విక్రమం అవుతుందన్నారు. మీ త్యాగం ఎన్నటికీ ఎప్పటికీ మరువలేనని కొనియాడారు. నేడు మొదటి విడతలో భాగంలో రేకులపల్లి గ్రామానికి చెందిన రైతులకు 46 మందికి ఐదు కోట్ల 40 లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫునఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు . అదేవిధంగా త్వరలో మిగిలిన వారికి కూడా ప్రభుత్వం తరఫున నష్టపరిహారం హార్థిక సహాయం వచ్చే విధంగా ప్రభుత్వం తరఫు నుంచి కృషి చేస్తామని పేర్కొన్నారు. మీ త్యాగం వల్లనే నేడు విద్యుత్ సరఫరా అవుతుంది కావున గద్వాల నియోజకవర్గం ప్రజల తరఫున మీకు ధన్యవాదాలని రైతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,



రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్ శ్రీను, రిజ్వాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు హనుమంతు రెడ్డి, వంట భాస్కర్, కురుమన్న ధర్మ నాయుడు, రామాంజనేయులు, మధు వీరేష్, ఓం ప్రకాష్, కొత్త గణేష్ పరశురాముడు, తహసీల్దార్ మల్లికార్జున్, డి టి శివకుమార్, అధికారులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నారాయణపేట టౌన్, నవంబరు 15 ప్రభాతవార్త:** ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటిం చాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీస్ బాల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రం లోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశంఎక్కువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను అన్నారు.వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనా లను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు, రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులుతెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఆంజనే యులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి కొనసాగించాలి

**పాన్‌గల్ నవంబరు15 ప్రభాతవార్త:** ఉన్నత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసము శారీరక దృఢత్వంతో కలిగుతుందని షైన్ ఏ లైఫ్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ బాధగౌని మానస అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో షైన్ ఏలైఫ్ ట్రస్ట్ సహకారంతో గ్రామ యువకుల ఆధ్వర్యంలోకార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ మానస ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి తమ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజేతగానిలిచిన తాడిపర్తి జట్టుకు రూ.50వేల నగదుతో పాటు జ్ఞాపికలను అందజేశారు. భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉం దని గ్రామీణ ప్రాంతాలలో యువత పట్టుదలతో చదవడంతో పాటు తమకు ఇష్టమైన క్రీడలపట్ల మక్కువను పెంపొందించుకొని అందులో రాణించేందుకు కష్టపడాలని పిలుపునిచ్చారు. ఒక చింతకుంట గ్రామంలోనే కాకుండా ఈ ప్రాంతం తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో సైతం తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఉదృతం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని తెలిపారు గ్రామంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీ లను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు గ్రామ యువతకి ఆమె సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు బాధగౌని అనూష స్థానిక నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.